01-02-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మొత్తం కల్పంలో అత్యంత పెద్ద వ్యక్తి ఈ బ్రహ్మ, వీరిలోకే తండ్రి ప్రవేశిస్తారు, వీరినే మీరు ఫాలో చేయాలి"

ప్రశ్న:- బాప్ మరియు దాదా, ఇరువురి యొక్క విశేష గుణమేమిటి, దానిని మీరు ఫాలో చేయాలి?

జవాబు:- తండ్రి నిరాకారి నో నిరహంకారి, అలాగే దాదా కూడా సాకారంలో ఉంటూ సదా నిరహంకారులు. ఇంత గొప్ప వ్యక్తి అయినప్పటికీ ఎంత సాధారణంగా ఉంటారు. ఒకవైపు, వీరు ఉన్నతోన్నతమైనవారు, వజ్రంగా తయారుచేసే బాబా యొక్క డిబ్బి అని అంటారు, మరోవైపు, వీరు తండ్రి ప్రవేశించినటువంటి అతి పురాతనమైన లాంగ్ బూట్ అని అంటారు. ఇరువురూ పిల్లల సేవలో హాజరై ఉన్నారు. కావున ఇలాగే పిల్లలు కూడా ఫాలో ఫాదర్ చేస్తూ నిరహంకారులుగా అయి సేవ చేయాలి.

గీతము:- ఓం నమః శివాయ...

ఓంశాంతి. పిల్లలు ఎవరి మహిమను విన్నారు? ఉన్నతోన్నతమైనవారు భగవంతుడు, వారి పేరు శివ్ అని పిల్లలందరూ అంటారు. శివాయ నమః అని అంటారు కదా, ఇదైతే భారతవాసులకు తెలుసు, శివజయంతిని కూడా జరుపుకుంటారు. త్వమేవ మాతాశ్చ పితా... అని అంటూ మహిమను కూడా చాలా చేస్తారు, కానీ కేవలం శివాయ నమః అని మాత్రమే అంటారు. వారు మాతా-పిత ఎలా అవుతారు, వారసత్వాన్ని ఎలా ఇస్తారు - ఇది మొత్తం ప్రపంచంలో ఎవరికీ తెలియదు. వీరైతే అద్భుతమైనవారు. శివబాబా నిరాకారుడు. ఎప్పటివరకైతే శివబాబాకు శరీరం లభించదో, శివబాబా ఏం చేస్తారు! శివబాబా అయితే నిరాకారుడు. నిరాకారుని మహిమనే పాడుతారు. అన్నింటికన్నా ఉన్నతోన్నతమైనది వారు నివసించే స్థానము. ఏ స్థానము? మూలవతనము. తర్వాత బ్రహ్మ, విష్ణు, శంకరుల నివాస స్థానమేమిటి? సూక్ష్మవతనము! తర్వాత జగదంబ యొక్క నివాస స్థానము - ఈ స్థూలవతనము. జగదంబ అయితే ఇక్కడ నివాసించేవారై ఉంటారని అందరికీ తెలుసు. జగత్తు అనగా మనుష్య సృష్టి. పేరైతే చాలా బాగుంది - జగదంబ, కానీ వారెవరు? ఎక్కడ నుండి వచ్చారు? ఇవేవీ తెలియవు. వారి పరిచయం ఎక్కడ నుండి లభించింది? తప్పకుండా ఎవరో గొప్ప వ్యక్తి నుండి లభించాలి, వారిలోకే పరమపిత పరమాత్మ వస్తారు. నిరాకార ఆత్మలు కూడా సాకార శరీరాలలోకి వస్తాయి. ఆత్మ అయితే జంతువులలో కూడా ఉంటుంది, కానీ వాటికి ఏ గాయనము లేదు. గాయనం ఏ గొప్పవారికి ఉంటుంది? నిరాకార శివబాబాకు. వారు ఎప్పటివరకైతే శరీరంలోకి రారో, అప్పటివరకు ఏమీ చేయలేరు. ఆత్మకు కూడా ఎప్పటివరకైతే శరీరం లభించదో, అప్పటివరకు పాత్రను అభినయించలేదు. కేవలం శరీరానికైతే గాయనం ఉండదు. శరీరంలోకి ఎప్పుడైతే ఆత్మ వస్తుందో, అప్పుడే దానికి గాయనం ఉంటుంది. తండ్రి అంటారు, పతితపావనా అని నా మహిమను అందరూ చేస్తారు, కానీ నేను ప్రవేశించేందుకు నాకు కూడా మనుష్య తనువు కావాలి. శరీరం లేకుండా ఏమీ చేయలేరు. కావున తండ్రి కూడా వచ్చి శరీరాన్ని తీసుకుంటారు. వారు గర్భంలోకి రారు. శివజయంతి అని కూడా అంటూ ఉంటారు, కానీ శివబాబా ఏ శరీరంలోకి వచ్చారు మరియు ఎప్పుడు వచ్చారు, ఇది తెలియదు. అచ్ఛా, రాత్రి సమయంలో వచ్చారు, కానీ ఏ శరీరంలోకి వచ్చారు, ఇది తెలియదు. భగీరథ్ అనగా భాగ్యశాలి రథము అని కూడా అంటూ ఉంటారు కావున తప్పకుండా మనుష్య శరీరం అయి ఉంటుంది. ఈ శరీరం ఏదైతే ఉందో, దేనిలోనైతే పరమపిత పరమాత్మ ప్రవేశిస్తారో, ఇది ఎంత ఉన్నతమైన శరీరము. శివబాబా బ్రహ్మలోకి తప్ప ఇంకే శరీరంలోకి రాలేరని ఇప్పుడు మీకు తెలుసు. పరమపిత పరమాత్మ బ్రహ్మ ద్వారానే వచ్చి మనుష్య సృష్టిని రచిస్తారు, ఎప్పుడెప్పుడైతే భారత్ చాలా దుఃఖమయంగా మరియు భ్రష్టాచారిగా అయిపోతుందో, అప్పుడు పరమపిత పరమాత్మ ఈ శరీరంలోకి ప్రవేశించి, మిమ్మల్ని సుఖమయంగా, శ్రేష్ఠాచారిగా తయారుచేస్తారు. ఈ భగీరథుడు లేకుండా శివబాబా కూడా ఏమీ చేయలేరు. ఎవరో ఒకరైతే కావాలి కదా. ఈ శరీరం శివబాబాది. వీరు లేకపోతే మీరు శివబాబా నుండి వారసత్వాన్ని పొందలేరు. ప్రజాపిత బ్రహ్మ మరియు త్రిమూర్తి బ్రహ్మ అని కూడా అంటూ ఉంటారు. దేవ దేవ మహాదేవ అని అంటారు. ఈ ముగ్గురిలోనూ బ్రహ్మ పేరు ఎందుకు ఉన్నతమైనది? బ్రహ్మ అయితే ఇక్కడే ఉన్నారు, వీరి రథంలోకే వస్తారు. విష్ణువు మరియు శంకరులనైతే దేవతలు అని అంటారు. అచ్ఛా, మరి బ్రహ్మ ఎవరైతే ఉన్నారో, వారిని దేవత అని అనాలా? వారైతే ప్రజాపిత బ్రహ్మ. మనుష్య తనువు కావాలి. ప్రజాపిత బ్రహ్మ ద్వారా సృష్టిని రచిస్తారు అని అంటూ ఉంటారు కూడా. కావున తప్పకుండా బ్రహ్మ ముఖం ద్వారానే బ్రాహ్మణులను రచిస్తారు. కావున వీరు ఎంత గొప్ప వ్యక్తి, కానీ ఎంత సాధారణంగా ఉన్నారు. ఇంత గొప్పవారు, వీరి జీవనశైలిని చూడండి, ఎంత సాధారణంగా ఉంది. ఎంత నిరహంకారి. ఇప్పుడు వచ్చి మీ సేవలో ఉపస్థితులయ్యారు. చూడండి, ఎలా కూర్చొని చదివిస్తారు. మీరు ఏం

చదువుకుంటున్నారు? మేము రాజయోగం యొక్క చదువును చదువుకుంటున్నాము అని మీరు అంటారు, ఎవరు చదివిస్తారు? పరమపిత పరమాత్మ. కావున చిన్నవారు, పెద్దవారు, వృద్ధులు, యువత, అందరూ చదువుకుంటారు. ఇది మనుష్యుల నుండి దేవతలుగా మరియు విశ్వానికి యజమానులుగా అయ్యేటువంటి ఈశ్వరీయ కాలేజ్. ఇక్కడికి మనం వచ్చిందే చదువుకునేందుకు మరియు విశ్వ రాజ్యాధికారాన్ని తీసుకునేందుకు. లక్ష్మీ-నారాయణులు ఎప్పుడైతే విశ్వంపై రాజ్యం చేసేవారో, అప్పుడు ఇంకే ధర్మము లేదు, ఏ ఖండము లేదు. ఒక్క భారత్ ఖండమే ఉండేది. ఇప్పుడు మళ్ళీ ఆ పదవిని ప్రాప్తి చేసుకునేందుకు మీరిక్కడ ఎలా కూర్చుని ఉన్నారు. ఈ చదువుతో తప్ప మీరు విశ్వానికి యజమానులుగా అవ్వలేరు, భారత్ శివాలయంగా అవ్వలేదు. శివబాబానే నిరాకారి, నిరహంకారి అని అంటూ ఉంటారు. ఎప్పటివరకైతే శరీరంలోకి ప్రవేశించరో, అప్పటివరకు నిరహంకారితనాన్ని ఎలా చూపించాలి. అకాలమూర్త్... అని అంటూ ఎంత మహిమ ఉంది. అలాగని వారు శవాన్ని కూడా బ్రతికించగలరు అని కాదు. మమ్మల్ని పరమపిత పరమాత్మ చదివిస్తున్నారని, ప్రజాపిత బ్రహ్మ ద్వారా రాజయోగాన్ని నేర్పిస్తున్నారని పిల్లలైన మీకు చాలా నషా ఉండాలి. బ్రహ్మను తప్ప ప్రజాపిత అని ఇంకెవరినీ అనలేరు. శివ్ లేక విష్ణువు, ప్రజాపిత అని కాదు. అలా కాదు, బ్రహ్మనే మొత్తం మనుష్య సృష్టికి తండ్రి మరియు ఆత్మలకు తండ్రి శివబాబా, ఇకపోతే ఆ తండ్రి గురించి అయితే ఎవరికీ తెలియనే తెలియదు. తమ ఆత్మ గురించే తెలియదు. పుణ్యాత్మ, పాపాత్మ అని అంటారు, మళ్ళీ మేమే పరమాత్మ అని ఎందుకు అంటారు. ఎంత మోసము. నేటికి 5 వేల సంవత్సరాల క్రితం శాంతి, పవిత్రత, సంపద ఉండేవని పిల్లలైన మీకు తెలుసు. ఇప్పుడు తండ్రి అంటారు, నేను వచ్చి అందరికీ జ్ఞానాన్ని ఇస్తాను, ఇంతకుముందు మీకేమీ తెలిసేది కాదు, ఇప్పుడు అంతా తెలుసు. తండ్రి యొక్క జీవిత చరిత్రను, తండ్రి ద్వారానే తెలుసుకోవడం జరుగుతుంది. ఇప్పుడు నిరాకారునికి జీవిత చరిత్ర ఎలా ఉండగలదు. తప్పకుండా సాకారంలోకి వచ్చినప్పుడు జీవిత చరిత్ర ఉంటుంది. కేవలం ఆత్మకు మాత్రమే జీవిత చరిత్ర ఉండజాలదు. జీవాత్మగా అవ్వాలి, అప్పుడు పునర్జన్మలలోకి రావాలి, అప్పుడే జీవిత చరిత్ర ఉంటుంది. వారు 84 లక్షల యోనులు ఉన్నాయి అని అంటారు. తండ్రి అంటారు, 84 లక్షల జన్మలు ఏమైనా ఉంటాయా. ఇవన్నీ ప్రగల్భాలు. తండ్రి స్వయంగా అంటారు, నేను బ్రహ్మ తనువులోకి వచ్చి మీకు వేదాల సారాన్ని అర్థం చేయిస్తాను. దానితో పాటు రాజయోగాన్ని నేర్పిస్తాను మరియు రచయిత, రచన యొక్క ఆదిమధ్యాంతాల రహస్యాన్ని కూడా అర్థం చేయిస్తాను. మొట్టమొదటగా, గొప్ప-గొప్ప ఋషులు, మునులకే తెలియనప్పుడు, వాళ్ళ సంతానము ఎలా తెలుసుకోగలరు. మరి అతి గొప్పవారు, ఎంత సాధారణ రూపంలో ఉన్నారో చూడండి. ఉన్నతోన్నతమైనవారు, వజ్రంగా తయారుచేసేవారు తండ్రి. ఇది వారి డిబ్బి. రథము అని అనండి, పాత చెప్పు అని అనండి, అన్నింటికన్నా పాత చెప్పు ఇది. మొట్టమొదట, ఎప్పుడైతే ఆత్మ వస్తుందో, అప్పుడు పూర్తిగా నంబరువన్ గా ఉండేది, శ్రీ నారాయణుడిని నంబరువన్ లో ఉంచుతారు. శ్రీ లక్ష్మి కూడా ప్లస్ లో ఉన్నారు. వారు కూడా పునర్జన్మలు తీసుకున్నారు. మొదట సూర్యవంశంలో, తర్వాత చంద్రవంశంలో... ఇలా జన్మలు తీసుకుంటారు, 84 జన్మల లెక్క కూడా కావాలి కదా. 84 లక్షల జన్మల లెక్కనైతే ఎవరూ చెప్పలేరు. 84 లక్షల జన్మలు అన్న కారణంగా, కల్పం ఆయువును కూడా లక్షల సంవత్సరాలు అని రాసేసారు. ఒకవేళ లక్షల సంవత్సరాలు అయినట్లయితే, భారతవాసులైన హిందువులు చాలామంది ఉండి ఉంటారు. కానీ ఈ సంఖ్య అయితే ఇంకా తక్కువగా ఉంది. భారత్ యొక్క దేవీ-దేవతా ధర్మం ప్రాయః లోపమైపోయింది. ఎవరూ తమను తాము దేవత అని చెప్పుకోలేరు ఎందుకంటే దేవతలైతే సర్వగుణ సంపన్నులుగా ఉండేవారు. ఇప్పుడు అలా లేరు. ఇది రావణ రాజ్యము, రామ రాజ్యము కాదు. ప్రపంచంలోని వారికి రాముడిది కానీ, రావణుడిది కానీ జీవిత చరిత్ర తెలియదు. రోజురోజుకూ రావణ రాజ్యం పెరుగుతూ ఉంటుంది. ప్రపంచం పతితంగా అవుతూ ఉంటుంది. 16 కళల నుండి పడిపోతూ-పడిపోతూ, ఇప్పుడు ఏ కళ లేదు. అందరూ అంటారు, నిర్గుణుడినైన నాలో ఏ గుణము లేదు, మీరే దయ చూపించండి, తద్వారా మేము సర్వగుణ సంపన్నులుగా, 16 కళల సంపూర్ణులుగా అవుతాము అని. భారత్ మొదట పరిస్తాన్ గా ఉండేది. అనడమైతే అంటారు కానీ సృష్టి చక్రం గురించి ఏమీ తెలియదు. తండ్రి అంటారు, మాయ మిమ్మల్ని తుచ్ఛబుద్ధి కలవారిగా చేసేసింది. కానీ తమ గర్వం ఎంత ఉంది.

పిల్లలైన మీతో తండ్రి అంటారు, మధురమైన పిల్లలూ - మీరు రాముడిని స్మృతి చేసినట్లయితే, మాలలో కూర్చబడేందుకు యోగ్యులుగా అవుతారు. రుద్రమాల తర్వాత విష్ణుమాల ఉంటుంది. భక్త మాలలో భక్తుల మహిమ ఉంటుంది. ఇది రుద్రమాల, తర్వాత విష్ణుమాలలో కూర్చబడాలి అనగా విష్ణువు యొక్క రాజ్యంలోకి వెళ్తారు. ఎంత ఉన్నతమైన జ్ఞానము. సన్యాసం కూడా రెండు రకాలుగా ఉంటుంది. అది హఠయోగ సన్యాసము. కర్మసన్యాసమైతే ఎప్పుడూ జరగజాలదు. కర్మలు లేకుండానైతే మనుష్యులు ఉండలేరు. ప్రాణాయామం చేస్తూ కూర్చుండిపోతారు, అయినా కర్మలైతే చేస్తారు కదా. అనేక రకాలుగా అభ్యాసం చేస్తారు. అదేమీ రాజయోగం కాదు. అది హద్దు సన్యాసము,

హఠయోగ సన్యాసము. అది కూడా భారత్ యొక్క ధర్మము, పవిత్రతకు సంబంధించినది. కానీ దేవీ-దేవతలంత పవిత్రంగా ఇంకే ధర్మము ఉండజాలదు. అక్కడేమీ సన్యసించాల్సిన అవసరం ఉండదు, ఎందుకంటే ఆత్మ పవిత్రంగా ఉంటుంది కావున వారికి శరీరం కూడా పవిత్రమైనదే లభిస్తుంది. ఆత్మలోనే మాలిన్యం ఏర్పడుతుంది. కళలు తగ్గిపోతూ-తగ్గిపోతూ పతితంగా అవ్వాల్సి ఉంటుంది. ఇప్పుడు ఆత్మలందరూ ఇనుప యుగంలో ఉన్నారు, అందరూ నల్లగా ఉన్నారు. ఆత్మ ఎప్పుడైతే పవిత్రంగా ఉండేదో, అప్పుడు తెల్లగా ఉండేది. ఇప్పుడు ఆత్మ అపవిత్రంగా ఉంది కావున శరీరాలు కూడా అపవిత్రంగా, నల్లగా ఉన్నాయి. శ్యామసుందరుడు అని కూడా అంటూ ఉంటారు. కృష్ణుడి చిత్రాన్ని కూడా నల్లగా మరియు తెల్లగా తయారుచేస్తారు. ఇప్పుడు మీరందరూ శ్యామసుందరులు. మొదట భారత్ బంగారు యుగంగా ఉండేది, ఇప్పుడు ఇనుప యుగంగా ఉంది. ఇప్పుడు మళ్ళీ బాబా జ్ఞాన చితిపై కూర్చోబెట్టి తెల్లగా తయారుచేస్తారు. ఒకవేళ ముక్తి మరియు జీవన్ముక్తి కావాలంటే, ఆ వికారాల బంధాన్ని క్యాన్సల్ చేయాలి. పవిత్రతా రాఖీని కట్టుకోండి. ఇది ఇప్పటి విషయమే, ఇప్పుడు మీరు బ్రహ్మ యొక్క పిల్లలు. బ్రాహ్మణులుగా అవ్వకుండా ఎవరూ ఇక్కడికి రాలేరు. మీరు బ్రహ్మ ముఖవంశావళి. శివబాబా అంటారు, నిరాకారుడినైన నా మహిమనైతే పాడుతారు, కానీ శరీరం తీసుకోనంతవరకు ఏం చేయగలను. నేను అనేక జన్మల అంతిమ జన్మలో వస్తాను. ఇప్పుడు అందరి వినాశనం జరగనున్నది. బ్రహ్మ ద్వారా స్థాపన, దేనిది? కలియుగం యొక్క స్థాపనైతే ఎప్పుడూ జరగదు. సత్యయుగ స్థాపనే జరుగుతుంది, సంగమంలో జరుగుతుంది. తండ్రి అంటారు, నేను సంగమయుగంలో వస్తాను. బ్రాహ్మణులైన మీ కొరకు ఇది సంగమము, మిగిలినవారందరికీ ఇది కలియుగము. ఈ సమయంలో అందరూ ఘోర అంధకారంలో ఉన్నారు. తండ్రి వచ్చి, ఘోర అంధకారాన్నే అత్యంత ప్రకాశంగా చేస్తారు. ఇది విచిత్రము అని పిల్లలైన మీకు తెలుసు. కృష్ణుడైతే చిన్న బాలుడు, వారేమీ అర్థం చేయించలేరు. కృష్ణుని ఆత్మ కూడా అంతిమ జన్మలో, వేరే నామ రూపాలతో, వీరి ద్వారా అర్థం చేసుకుంటుంది, అందుకే వీరిని శ్యామసుందరుడు అని కూడా అంటారు. అచ్ఛా!

మధురాతి మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. బాప్ దాదా సమానంగా నిరహంకారి మరియు నిరాకారిగా అవ్వాలి. అందరి సేవను చేయాలి.

2. ముక్తి-జీవన్ముక్తి కోసం పవిత్రత యొక్క రాఖీని కట్టుకోవాలి. జ్ఞాన చితిపై కూర్చోవాలి.

వరదానము:- శక్తిశాలి బ్రేక్ ద్వారా సెకెండులో వ్యక్త భావం నుండి అతీతంగా అయ్యే అవ్యక్త ఫరిశ్తా మరియు అశరీరీ భవ

నలువైపులా శబ్దాలతో కూడిన వాయుమండలం ఉన్నా కానీ, మీరు ఒక సెకెండులో ఫుల్ స్టాప్ పెట్టి వ్యక్త భావం నుండి అతీతులుగా అయిపోండి, వెంటనే బ్రేక్ పడాలి, అప్పుడు అవ్యక్త ఫరిశ్తా లేక అశరీరి అని అంటారు. ఇప్పుడు ఈ అభ్యాసం యొక్క అవసరం చాలా ఉంది, ఎందుకంటే అకస్మాత్తుగా ప్రకృతి ఆపదలు రానున్నాయి, ఆ సమయంలో బుద్ధి ఇంకెక్కడికీ వెళ్ళకూడదు, కేవలం తండ్రి మరియు నేను, అంతే. బుద్ధిని ఎక్కడ జోడించాలని అనుకుంటే, అక్కడ జోడించబడాలి. దీని కొరకు ఇముడ్చుకునే శక్తి మరియు సర్దుబాటు శక్తి కావాలి, అప్పుడు ఎగిరే కళలోకి వెళ్ళగలరు.

స్లోగన్:- సంతోషం యొక్క ఔషధాన్ని తింటూ ఉన్నట్లయితే మనసు మరియు బుద్ధి శక్తిశాలిగా అయిపోతాయి.

మాతేశ్వరి గారి అమూల్యమైన మహావాక్యాలు

“ప్రపంచంలోని అనేక రకాల మతాల కన్నా పరమాత్మునిది శ్రేష్ఠ మతము”

ఈ ప్రపంచంలో మూడు రకాల మతాలున్నాయి. ఒకటి మన్మతము, రెండవది గురువుల మతము, మూడవది శాస్త్రాల మతము. ఇప్పుడు ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే, మన్మతము, గురువుల మతము మరియు శాస్త్రాల మతము, ఇవన్నీ ఆత్మల మతాలు. ఇవి దేవతల మతము కాదు, పరమాత్మ మతము కాదు. ఒకవేళ దేవతల మతము ఏదైనా లభించినా, అది కూడా మనుష్యాత్మల మతమే. అయితే, దేవతలు సర్వగుణ సంపన్నులు, 16 కళల సంపూర్ణులు, వారికి గురువుల మతము, శాస్త్రాల మతము అవసరం లేదు. వారికి గురువుల అవసరం కూడా ఉండేది

కాదు. సద్గతి కోసం గురువులను ఆశ్రయించడం జరుగుతుంది. కనుక ఎవరైతే అధోగతిలో ఉన్నారో, వారు గురువులను ఆశ్రయించవచ్చు, కానీ సత్య-త్రేతా యుగాలలో అధోగతి లేదు కదా, కనుక అక్కడ గురువులను ఆశ్రయించే అవసరం లేదు. వాస్తవానికి సత్యమైన గురువు ఒక్క పరమాత్మ మాత్రమే, వారు సర్వాత్మలకు సద్గతినిచ్చేందుకు ఈ డ్రామా అంతిమములో వస్తారు. మిగిలినవారంతా పేరుకు మాత్రమే గురువులు ఎందుకంటే ఏ మనుష్యాత్మ కూడా ముక్తి మరియు జీవన్ముక్తుల మార్గాన్ని తెలపలేరు. దేవతలు కూడా మనుష్యుల నుండి దేవతలుగా అయ్యారు, అంతేకానీ వారేమీ మూడవ నేత్రం కలవారు లేక నాలుగు భుజాలు కలిగినవారు కాదు. దేవతలంటే మనుష్యుల కంటే భిన్నమైనవారని మనుష్యులు భావిస్తారు. అయితే, భిన్నత్వమేమిటంటే , వారు 16 కళల సంపూర్ణులైన కారణంగా చాలా పవిత్రమైనవారు, వారి సంస్కారాలు శుద్ధంగా ఉండేవి, ఇకపోతే, వారు కూడా మనుష్యులే. మనుష్యులలో దైవీ గుణాలు ఉన్నప్పుడు, వారిని దేవతలని అంటారు. ఇప్పుడీ మతము మనకు పరమాత్ముని ద్వారా లభిస్తూ ఉంది. మనము మనుష్య మతము లేక గురువుల మతముపై లేము. మనము పరమాత్ముని మతముపై నడుస్తున్నాము, ఆత్మలందరి కంటే పరమాత్మ మతము తప్పకుండా శ్రేష్ఠంగా ఉంటుంది. అచ్చా - ఓంశాంతి.